# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్


సోమవారం 8, డిసెంబర్ 2025











# కాసుల కోసం కక్కుర్తి..

● కన్నతల్లికి కడుపుకోత

● కేసు పట్టు కమిషన్ కొట్టు

● ఆర్ఎంపీ, పీఎంపీ, అంబులెన్స్ డ్రైవర్లదే హవా....

మంచిర్యాల, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలు రోజురోజుకి మితి మీరుతున్నాయని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు, కొన్ని వైద్యశాలల్లో అయితే అరకొరగా, సరైన ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, లేక ఉన్న వారితో మ్యా మ్యా తో మేనేజ్ చేస్తున్నారు. మంచిర్యాల జిల్లాలోని 18 మండలాలు పక్కనే ఉన్నటువంటి కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో గల 15 మండలాల రోగులకు మంచిర్యాల పట్టణం లోని ఆస్పత్రులే శరణ్యం కాగా, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఏ చికిత్సకి, ఏ ఆసుపత్రికి వెళ్లాలో తెలియక పోవడంతో వారి యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని గ్రామాలలో ఆర్ఎంపీ, పీఎంపీ, అంబులెన్స్ వారిదే హవా కొనసాగుతుంది. వారు చెప్పే హాస్పిటల్‌కి వెళ్లాలని చీటీలు సైతం రాసి పంపుతున్నారని జిల్లా వాసులు వాపోతున్నారు.

2లో..

# తొలి విడత పోలింగ్ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

✳ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్, ప్రభాతవార్త:

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మొదటి విడత పోలింగ్ నిర్వహించే లింగాపూర్, సిర్పూర్‌యు, జైనూర్, కెరమెరి, వాంకిడి మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, జోనల్ అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మిగతా 2లో..

# సర్పంచ్‌లకు రాజకీయ పార్టీలను ఆపాదించడం రాజ్యాంగ విరుద్ధం

❖ 73వ రాజ్యాంగ సవరణ (1992) ❖ రాజకీయ పార్టీలకు రహితంగా సర్పంచ్‌ల ఎన్నిక

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

సర్పంచ్‌లకు రాజకీయ పార్టీలను ఆపాదించడం రాజ్యంగ విరుద్ధం. గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధించడం కోసం దేశాభివృద్ధికి మూలమైన గ్రామస్థాయి అభివృద్ధిని పోత్సహించడం కోసం పంచాయితీరాజ్ చట్టాన్ని రూపోదిండం జరిగింది. పంచాయితీరాజ్ చట్టం (1992) 73వ రాజ్యంగ సవరణ ప్రకారం ఎక్కడకూడా సర్పంచ్‌లను రాజకీయ పార్టీ పరంగా పొందుపరచలేదు. కేవలం గ్రామాభివృద్ధి కోసం గ్రామ ప్రజలచేత రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నుకోబడే నాయకుడే సర్పంచ్. స్థానికసంస్థలను బలోపేతం చేయడం కోసం పంచాయితీరాజ్ చట్టంలో మూడు అంచెల వ్యవస్థను రూపొందించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయడం జరిగింది. దీనివల్ల గ్రామస్థాయిలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమ పథకాల అమలు జరుగుతాయి. మిగతా 2లో..



# కాసుల కోసం కక్కుర్తి..

(మొదటిపేజీ తరువాయి)

హస్పిటల్లో చేరితే ఆపరేషన్, ఓపి, ఐపీ, ఎక్స్‌రే, ల్యాబ్, స్కానింగ్, మెడికల్ స్టోర్లలో మందులు ప్రతి దాంట్లో కేసును బట్టి 30 శాతం నుంచి 40 వరకు ఆర్ఎంపీలకు పీఎంపీలకు అంబులెన్స్ వారికి కవర్లలో ఉంచి కౌంటర్లలో పెట్టి మరి, అప్పజెప్పుతున్నారని తీవ్రమైన విమర్శలు ఉన్నాయి. ఇక గర్భవతులైన తల్లులను సైతం నార్మల్ డెలివరీ చేయాల్సిన సందర్భాలలో కూడా ఆపరేషన్ చేయాలి పాప అడ్డం తిరిగిందని, ఉమ్మనీరు మింగిందని, పేగు మెడకేసుకొందని సాకులు చెబుతూ పెద్ద ఆపరేషన్లు చేసి 50 వేల నుంచి మొదలుకొని రెండు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. నార్మల్ డెలివరీ అయితే పది నుంచి 15 వేల వరకు తప్ప ఎక్కువరావు గనక, ఇలా చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. నార్మల్ డెలివరీ అయ్యే వారికి కూడా ఆపరేషన్ చేయడం వల్ల వారికి భవిష్యత్తులో గర్భసంచికి సంబంధించిన పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక డెలివరీ అయిన తర్వాత, పిల్లల డాక్టర్ కోసం వెళితే అక్కడ కూడా అదే పరిస్థితి, చిన్నారి పుట్టవలసిన దానికంటే బరువు తక్కువ పుట్టాడని హాట్ బాక్స్‌లో పెట్టాలని, నంజు మింగాడని, పచ్చలని, తల్లిదండ్రుల ముక్కు పిండి మరి పిల్లల వైద్య డాక్టర్లు ఎక్కువ మొత్తంలో రూపాయలు వసూలు చేస్తున్నారని, ఓ పక్క పాపం బాబో, పాపో పుట్టిందని సంతోషపడాలా, వైద్యం ఖర్చులకోసం జేబులకు చిల్లులు పడ్డాయని బాధపడాలో తెలియని పరిస్థితిలో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తల్లి ఒకవోట చిన్నారులు ఒకచోట, దీంతో వాళ్ళ ఆరోగ్య సమస్యను ఆసరాగా తీసుకుని అమాయక ప్రజలను దొరికిన కాడికి దోచుకుంటున్నారని జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే దీనిపైన సంబంధిత జిల్లా వైద్యాధికారులు ప్రభుత్వ పాలన యంత్రాంగం తగు చర్యలు తీసుకుని ఇలాంటి ఆస్పత్రుల పర్మిషన్ రద్దు చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కమిషన్ల కోసం కక్కుర్తి పడే కొంత మంది ఆర్ఎంపీ, పీఎంపీ, అంబులెన్స్ వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# సర్పంచ్‌లకు రాజకీయ పార్టీలను ఆపాదించడం రాజ్యాంగ విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

దీనిలో గ్రామస్థాయిలో గ్రామపంచాయితీ, మండల స్థాయిలో మండల పరిషత్, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ అనే మూడు అంచెల వ్యవస్థ ఉంటుంది. ఇది పంచాయితీలను రాజ్యాంగబద్ధ సంస్థలుగా మార్చింది. ఆర్టికల్ 243 నుండి 243(ఓ) వరకు నిబంధనలను జోడించింది. గ్రామస్థాయిలో 29 విధులతో కూడిన అంశాలను 11వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థలను బలోపేతం చేయడం కోసం నూతన తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం 2018 రూపొందించడం జరిగింది. దీని ద్వారా ఎక్కువ అధికారాలను గ్రామపంచాయితీలకు ఎక్కువ అధికారాలను కట్టబెట్టడం జరిగింది. గ్రామస్థాయిలో సర్పంచ్ ఒక నాయకుడిగా ఉండి గ్రామప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి తోడ్పడం సర్పంచ్ ప్రధాన ధ్యేయం.

# సింగరేణి సిరుల సృష్టికర్తలకు కన్నీళ్లే మిగిలాయి

✳ లాభాల్లో వాటా లేదు.. వైద్యంలో తీవ్ర వివక్ష ✳ ఉరికొయ్యలపై విశ్రాంత కార్మికులు

✳ ఐఎన్టీయూసీ జాతీయ నేత జెట్టి శంకర్ రావు ✳ పెన్షన్ పెంపు, అపరిమిత వైద్యం కోసం ఐఎన్టీయూసీ డిమాండ్



నస్పూర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రానికే మణిహారమైన సింగరేణి సంస్థను తమ స్వేదంతో నిర్మించి, నష్టాల నుంచి లాభాల దిశగా నడిపించిన కార్మికులు నేడు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని, సంస్థ కోసం ప్రాణాలకు తెగించి పనిచేసిన వారు, విశ్రాంత జీవితంలో కనీస వైద్యానికి నోచుకోక, పెన్షన్ చాలక ఉరికొయ్యలపై వేలాడుతున్నారని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత కార్మికుల సమస్యలపై ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఖనవన్ ఫ్యామిలీ – వన్ విజన్ – వన్ మిషన్гг అని ప్రకటిస్తున్న యాజమాన్యం, ఆ నినాదంలో విశ్రాంత కార్మికులకు చోటు లేకుండా చేసిందని ధ్వజమెత్తారు. గతంలో 10 శాతంగా ఉన్న సింగరేణి లాభాలు ప్రస్తుతం 34 శాతానికి పెరిగాయని, ఈ వృద్ధిలో కార్మికుల పాత్రే కీలకమని శంకర్ రావు గుర్తు చేశారు. అయితే, పెరిగిన లాభాల్లో విశ్రాంత కార్మికుల సంక్షేమానికి కేటాయింపులు శూన్యంగా ఉండటం బాధాకరమన్నారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెన్షన్ పెరగడం లేదని, పెండింగ్ కేసులు ఏళ్ల తరబడి కోర్టుల్లో మగ్గుతున్నాయని వాపోయారు. సంస్థలో అధికారులు, కార్మికుల మధ్య ఉన్న వైద్య సదుపాయాల అంతరాన్ని ఆయన ఎండగట్టారు. అధికారులకు రూ. 25 లక్షల వైద్య పరిమితితో పాటు ఏటా రూ. 36,000 వైద్య భత్యం ఇస్తున్నారని, కానీ కార్మికులకు మాత్రం కేవలం రూ. 8 లక్షల పరిమితి విధిస్తూ, వైద్య భత్యం నిరాకరించడం దారుణమని మండిపడ్డారు. ఖప్రాణానికి కూడా హోదా ప్రమాణాలు పెట్టడం న్యాయమా?гг అని ఆయన యాజమాన్యాన్ని ప్రశ్నించారు. గ్రాట్యూటీ అమలు తేదీల విషయంలోనూ కార్మికులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2016 నుండి, సింగరేణి అధికారులకు 2017 నుండి గ్రాట్యూటీ పెంపు అమలు చేయగా.. కార్మికులకు మాత్రం 2018 నుండి అమలు చేసి తీవ్ర ఆర్థిక నష్టానికి గురిచేశారని విమర్శించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సమీక్ష తప్పనిసరిగా జరపాలని, మెడికల్ కార్డు పరిమితితో సంబంధం లేకుండా కార్మికులకు, రిటైర్డ్ ఉద్యోగులకు పూర్తి ఉచిత అపరిమిత వైద్యం అందించాలని, గ్రాట్యూటీ పెంపును 2016 నుంచే కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విషవాయువులు, దుమ్ము, ధ్వని కాలుష్యం, గని ప్రమాదాల మధ్య నిత్యం పోరాటం చేసే బొగ్గుగని కార్మికుడు యుద్ధ సైనికుడితో సమానమని పేర్కొన్నారు. ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ సారథ్యంలో హైదరాబాద్‌లో సింగరేణి కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు ద్వారా మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వంతో చర్చిస్తున్నామని, అయితే తక్షణ ఉపశమనంగా కరువు భత్యం లేని రిటైర్డ్ ఉద్యోగులకు అపరిమిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

# తొలి విడత పోలింగ్ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా ఈ నెల 11వ తేదీన నిర్వహించే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బంది ముందురోజు సాయంత్రం 4 గంటలకు అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, ఎన్నికలలో ఉపయోగించే సామాగ్రి, కవర్లు, పేపర్లు అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పత్రాలను సరి చూసుకోవాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో బ్యాలెట్ పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద కౌంటర్లు ఏర్పాటు చేసి రద్దీ లేకుండా చూసుకోవాలని తెలిపారు. సందేహాల నివృత్తి కొరకు పంపిణీ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, అల్పాహారం, భోజనం సమయానికి అందించాలని, జోనల్ అధికారులు తమ రూట్ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించాలని తెలిపారు. స్టేజ్ 2 ఆర్ఓ లకు మరోసారి శిక్షణ ఇవ్వాలని, పిఓ, ఓపిఓ లకు ఈ నెల 9వ తేదీన ఎన్నికలు జరిగే మండల కేంద్రాలలో ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించాలని తెలిపారు. ఈ నెల 10వ తేదీ ఉదయం 9 గంటలకు పోలింగ్ సిబ్బంది సామాగ్రి పంపిణీ కేంద్రానికి చేరుకొని రిపోర్ట్ చేసేలా చూడాలని, రూట్ల వారీగా అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని, పూర్తి బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా చేపట్టేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27లోగా ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాగజ్‌నగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న మొదటి, రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు,రీ అడ్మిషన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులు వచ్చే సంవత్సరం అనగా 2026 సంవత్సరం ఫిబ్రవరిలో జరగబోయే మొదటి, రెండవ, మూడవ సంవత్సరం సెమిస్టర్ 1, సెమిస్టర్ 3, సెమిస్టర్ 5 పరీక్షా రుసుమును ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఆన్లైన్ ద్వారా ఈనెల 27లోగా ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ తూదూరు దత్తాత్రేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా రూ. 500 అపరాధ రుసుముతో 02 జనవరి, 2026, రూ.1,000 అపరాధ రుసుముతో ఫీజు చెల్లించేందుకు 07 జనవరి, 2026 వరకు గడువు ఉందని తెలిపారు. సైన్స్ విద్యార్థులు అదనంగా ప్రాక్టికల్ ఫీజు చెల్లించాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9160144943,9494314314, 9866398678 లను సంప్రదించాలని సూచించారు.

# శ్రీరాంపూర్‌లో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

- నేడు ప్రగతి స్టేడియంలో మండల మహా పడి పూజ, అగ్నిగుండ ప్రవేశం

నస్పూర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త



నగర సంకీర్తన నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో నేడు జరగనున్న అయ్యప్ప స్వాముల మహా సంగమం, మండల మహా పడి పూజను పురస్కరించుకొని అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన నిర్వహించారు. భక్తి భావాన్ని, ఆధ్యాత్మికతను పెంపొందించే లక్ష్యంతో కాలనీ పుర వీధుల్లో ఈ సంకీర్తన జరిగింది. శ్రీరాంపూర్ కాలనీలోని భక్తాంజనేయాలయం నుంచి ప్రారంభమైన ఈ నగర సంకీర్తనలో అయ్యప్ప స్వాములు అయ్యప్ప, గణపతి, కుమారస్వామి చిత్రపటాలతో పాల్గొన్నారు. భక్తులు అయ్యప్పస్వామి నామస్మరణ కీర్తనలు, భక్తి గీతాలతో కాలనీ వీధుల్లో నడుస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ (ఏబీఏపీ) శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్ మాట్లాడుతూ.. నేడు స్థానిక ప్రగతి స్టేడియంలో జిల్లా స్థాయి అయ్యప్ప స్వాముల మహా సంగమం, మహా మండల పడిపూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కేరళకు చెందిన సంజీవ సంభూద్రి గురుస్వామిచే ఈ పూజా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. పాప ప్రక్షాళనకు, భక్తి ప్రదర్శనకు చిహ్నంగా అయ్యప్ప స్వాములతో అగ్నిగుండంలో నడిపించడం కూడా జరుగుతుందని ఆయన వెల్లడించారు. లోక కళ్యాణార్థం, శ్రీరాంపూర్ ఏరియా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సింగరేణి మరింత అభివృద్ధి చెంది అందరికీ ఉపాధి కల్పించాలని కోరుతూ సామూహికంగా ఈ పడి పూజ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. వాడ వాడలా అయ్యప్ప స్వామి దీక్షా ప్రాముఖ్యతను భక్తులకు వివరిస్తున్నామని, పడి పూజకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పూజా కార్యక్రమాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో ఏబీఏపీ శ్రీరాంపూర్ శాఖ గౌరవ సలహాదారు సాదు వీరభద్రస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ శివకుమార్, ఉపాధ్యక్షుడు చకిలం శ్రావణ్, ప్రధాన కార్యదర్శి భాస్కరి రాజేశం, ఏరియా కార్యదర్శి పడాల లింగయ్య, ఉపాధ్యక్షులు అప్పయ్య, సుంకెనపల్లి రాజేందర్, పొదిల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బోనం సమర్పించి... మొక్కులు చెల్లించి..

**- షష్టిబోనాలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు - భక్తులతో కిటకిటలాడిన ఈస్గాం శివమల్లన్న ఆలయం**

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం శివ మల్లన్న స్వామి దేవాలయంలో మార్గశిర మాసం షష్టి బోనాల సందర్భంగా మూడో ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండే కాకుండా మంచిర్యాల జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకుని మల్లన్న స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. దర్శనానంతరం బోనాలకు ప్రత్యేక అలంకరణ చేసి ఒగ్గు పూజారులతో బండారి పూజలు చేయించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. భక్తులు కుటుంబ సమేతంగా దేవాలయమునకు విచ్చేసి దేవాలయ పరిసర ప్రాంతంలో కొత్త బియ్యం, బెల్లంతో నైవేద్యం తయారు చేసుకుని స్వామివారికి బోనము సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు త్రాగునీటి సౌకర్యము, తాత్కాలిక వసతి దర్శనార్థం, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇస్గాం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి ఆదేశాల మేరకు ఇస్గాం ఎస్సై కళ్యాణ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనముల పార్కింగ్, ట్రాఫిక్ కంట్రోల్ చేయడంతో పాటు భక్తుల భద్రత చర్యలను, దేవాలయం వద్ద ఏలాంటి



ఆలయ ఆవరణలో బోనం తయారు చేస్తున్న భక్తులు

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందితో తగు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం కోసం ఈస్గాం గ్రామపంచాయతీ, కాగజ్నగర్ పట్టణ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినారు శివమల్లన్న సేవా సమితి ఈస్గాం గ్రామం సేవకులు, శ్రీ అరుణోదయ విద్యాలయం కాగజ్‌నగర్ భక్తులకు దర్శన సౌకర్యార్థము, ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా క్యూలైన్ల క్రమబద్ధీకరణ, త్రాగునీటి సరఫరా సేవలను అందించారు.



## కలిసి కట్టుగా పనిచేసి భాజపా బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలి

**- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

**కాగజ్‌నగర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

అందరూ కలిసి కట్టుగా పనిచేసి భాజపా బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కోరారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సాలిగాం భాజపా సర్పంచ్ అభ్యర్థి చింతపూడి వెంకన్న, కోర్సిని భాజపా సర్పంచ్ అభ్యర్థి ఎర్గటి శ్యాంరావు, వార్డు సభ్యులకు ఎన్నికల ప్రచార సరళి విషయమై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పనిచేసి భాజపా బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**- మిత్రుడు అనారోగ్యంతోఅకాల మరణంపాడేమోసి స్నేహాన్ని చాటుకున్న మిత్రులు**

**బోథ్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**

మండలంలోని దన్నూరు(బి) గ్రామానికి చెందిన భుక శేఖర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు. 1997-98 పదవ తరగతి విద్యార్థులు తమతో పాటుగా కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో కలత చెందారు. దీంతో తమ మిత్రుని కుటుంబ పరిస్థితి తెలుసుకొని, మిత్రుని అంత్యక్రియలకు 20 వేల ఆర్థిక సహాయం చేసి తమ పెద్దమనుషులు చాటుకున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగరంలో ఆయన అంతక్రియలలో మిత్రులు పాల్గొని పాడేమోసి మిత్రునిపై తమ ప్రేమను చాటుకున్నారు. భవిష్యత్తులో తమ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని ఆ కుటుంబానికి 9798 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల పూర్వ మిత్రబృందం భరోసా కల్పించారు.

## బెజ్జూర్ రేంజ్ లో ట్రైన్ బీట్ అధికారుల పర్యటన

**బెజ్జూర్, ప్రభాతవార్త :**



బెజ్జూర్ రేంజ్ పరిధిలోని ఇందర్‌గాం బేస్ క్యాంపు, గబ్బాయి బీట్ పరిధిలో ఆదివారం దూలపల్లి అకాడమీ హైదరాబాద్ 38వ శిక్షణ బీట్ అధికారులు ఏసిడి కృష్ణ ప్రసాద్ అధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇందర్ గాం బేస్కాం పరిధిలోని సహజ టేకు అడవి, రాముడు, భీముడు చెట్లను పరిశీలించారు. అనంతరం గబ్బాయి బీట్ లో పులి అడుగుదాడలను, శాకాహార జంతువుల జాడలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సఫియా బేగం, బిఓ లు గోపాల్ స్రవంతి వెంకటేశం బేస్ క్యాంప్ సిబ్బంది అనిమల్ ట్రాకర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**లక్షెట్టిపేట, డిసెంబర్ 07, ప్రభాతవార్త**



లక్షెట్టిపేట మండలంలో మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో పాల్గొన్నారు. మండలంలోని కొత్తూరు, చందారం , హన్మంతుపల్లి, రంగపేట్, జెండా వెంకటపూర్, బలరావుపేట్ గ్రామాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపును కోరుతు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల యొక్క గుర్తులపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కోరారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

## మధుకర్ ఆత్మహత్యకు కారకులైనా నిందితులను అరెస్టు చేయాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజి**

**తాండూర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

బిజెపి వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైనా నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. తాండూర్ లో ఆదివారం సాయంత్రం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మధుకర్ ను కాంగ్రెస్ నాయకులు వేధింపులకు గురి చేయడంతో ఆత్మహత్య తీసుకున్నడన్నారు. హైకోర్టు వారి బెయిల్ ను రద్దు చేసిన నిందితులను అరెస్ట్ చేయకుండా పోలీసులు కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. నిందితులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలన్నారు. మధుకర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం నుండి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్ల వల్ల కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, పోలీసులు వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, సీనియర్ నాయకులు శేషగిరి, గోవర్ధన్, చిరంజీవి, విజయ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, శ్రవణ్ కుమార్, ఎస్సీ మోరచ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింగ్, నాయకులు నాయకులు తిరుపతి, నాగరాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యాల ఏమాజి

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



బీఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చి నాయకులు తమ పార్టీ లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే కోవ లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆసిఫాబాద్ మండలం మానిగూడ గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ లో చేరి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10ఏళ్ల కేసిఆర్ పాలనలో గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి, కార్యకర్తలపై చూపే అభిమానానికి ఆకర్షతులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మడవి పోశెట్టి, కుమురం భీము, ఆత్రం భీము, లసమయ్య, ఆత్రం లక్ష్మి, బిత్రు బాయి, ఆత్రం లక్ష్మి, ఆత్రం భీం బాయి, బుజ్జి బాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటన

**కాగజ్‌నగర్ ,డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

నేడు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పర్యటించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దహెగాం, సిర్పూర్, కౌటాల మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచార నిమిత్తం పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6 గం.లకు చిన్నరాస్పల్లి, 7 గంటలకు గెర్రె, 8 గంటలకు హత్తిని, సాయంత్రం 5 గంటలకు సిర్పూర్ (టి) మండలంలోని పెద్దబండ, 6 గంటలకు కౌటాల మండలంలోని ముత్తంపేట, సా. 7 గంటలకు శిర్షా గ్రామాల్లో పర్యటన ఉంటుందని ఆయా గ్రామల ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని తెలిపారు.

## గ్రామాలల్లో స్థానిక పోరు హోరాహోరీ

**సారంగాపూర్, డిసెంబర్, 07, ప్రభాతవార్త:**

మండలంలో రెండవ విడుదల స్థానిక ఎన్నికలు గలవు మొత్తం 32 గ్రామపంచాయతీలకు నామినేషన్లు వేశారు. 32 గ్రామపంచాయతీలకు 5 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 27 గ్రామ పంచాయతీలకు 98మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. మండలంలోని గ్రామ వార్డులు 282అందులో 123 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా 159 వార్డులకు 488అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

### ఏకగ్రీవ గ్రామసర్పంచులు..

మండలంలోని స్వర్ణ కొత్తింటి మల్లేష్, పెండల్‌దారి సేకు బాయ్ గంగారాం, సాయినగర్‌తండా సబ్లె సరిత గోపాల్, రాంసింగ్‌తండా రాథోడ్ రజిత గవస్కర్, మహావీర్‌తండా పడే పంచిబాయ్ దిలీప్‌లకు ఆయా గ్రామ ప్రజలు తమ గ్రామాభివృద్ధి కోసమై కలిసికట్టుగా ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. మిగతా 27 గ్రామపంచాయతీలో హోరాహోరీ పోరు కొనసాగుతున్నాయి. ప్రత్యర్థులు ఒకరిపై ఒకరు గ్రామాభివృద్ధి కోసం వివిధ రకాల హామీలు ఇస్తున్నారు. జాం అభ్యర్థి కరిపె రవళి విలాస్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి 15 రకాల హామీలను ఇచ్చారు. ఉంగరం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. తను ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తానని తెలిపారు. యువత ముందుండి ఎన్నికలు నడపాలన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**ఉట్నూర్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:**



ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అన్ని సర్పంచ్ అభ్యర్థి బానోత్ సంగీత అన్నారు. ఆదివారం ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ గా బానోత్ సంగీతకు మద్దతుగా నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలోని కొమ్ముగూడ గ్రామానికి చెందిన బానోత్ సంగీత తరుపున గ్రామస్తులు గలీ గలీ, వడ వడ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉట్నూర్‌లో హోరా హోరీగా ప్రచారాలు కొనసాగుతున్నాయి.

## ఇద్దరిపై కేసు నమోదు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

పంచాయతీరాజ్ సాధారణ ఎన్నికల2025 నేపథ్యంలో ఎన్నికల నిబంధనలను దిక్కరించినందుకు గాను ఆసిఫాబాద్ మండలంలో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న సమయంలో ఈ నెల 5న ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామానికి చెందిన వినోద్, అదేవిధంగా ఈ నెల 3న బాబాపూర్ గ్రామానికి చెందిన సుభాష్ లు నామినేషన్ కేంద్రం వద్ద అనుమతి లేకుండా 30 మందితో ర్యాలీ నిర్వహించారన్నారు. ఈ సంఘటనపై ఎఫ్ఎస్టీ టీం డిప్యూటీ తహశీల్దార్ రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్హెచ్ఓ తెలిపారు.